క్లుప్తంగా

వైద్యశిబిరాన్ని వినియోగించుకోండి



నాగర్‌కర్నూల్ క్రైం: వృద్ధులు సంచార వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని వెంకటాపూర్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వృద్ధుల సంచార వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 64 మంది వృద్ధులకు రక్తపరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కృష్ణారావు, వైద్యులు కేశవులు, వనజ, స్వప్న పాల్గొన్నారు.

నిధులు మంజూరు

బల్మూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూత్రశాలల నిర్మాణాలకు ఈజీఎస్ పథకం ద్వారా రూ.20 లక్షలు మంజూరైనట్లు పీఆర్ ఏఈ శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈనిధుల ద్వారా బాలికలకు 16, బాలురకు 8 మూత్రశాలలు నిర్మించనున్నట్లు ఏఈ తెలిపారు.

సీఐకు ఘన సన్మానం

వెల్దండ: సీఐగా బాధ్యతలు చేపట్టిన విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ రవికి శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రసాద్, శేఖర్, అశోక్, కొండల్, దశరథ్, గణేష్, శివ, మహేష్, రవికుమార్, శ్రీను, రాజు, అనిల్, వెంకటయ్య, నాగరాజు ఉన్నారు.

వేసవిలో కూలీలందరికి పని కల్పించాలి

వెల్దండ: వేసవిలో వ్యవసాయ కూలీలకు, రైతులందరికీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించాలని ఏపీడీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జాబ్ కార్డులు, పనుల ఎంపిక తదితర వాటి వివరాలు సేకరించారు. వేసవి కావడంతో అధిక సంఖ్యలో కూలీలు ఉపాధి హామీ పనులకు వస్తారన్నారు. వారికి అనుగుణంగా ఉపాధి హామీ పథకంలో పనులను గుర్తించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ సునిత, ఇన్‌చార్జ్ ఏపీఓ ఈశ్వర్, ఈసీ దేవేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్ అందజేత

పెంట్లవెల్లి: మండల పరిధిలోని జటప్రోల్ చెందిన మొల్ల మహాదేవ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనకు రూ.1.50లక్షల సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. చెక్‌ను శనివారం వైస్ ఎంపీపీ భీంరెడ్డి, గోవింద్‌గౌడ్, భీంరెడ్డి, నాగిరెడ్డి, కృష్ణయ్య, జమీర్ తదితరులు అందజేశారు.

ఉపాధి కూలీలకు రూ.600 ఇవ్వాలి

పెంట్లవెల్లి: మండలంలోని గోపులాపూర్‌లో ఉపాధి హామీ కూలీలతో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని కానీ, అభివృద్ధి మాత్రం చేయలేకపోయిందన్నారు.

భగవంతరావు సేవలు మరువలేనివి

బల్మూర్: నల్లమల పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన దివంగత భగవంతరావు సేవలు మరువలేనివని మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీపతిరావు తెలిపారు. మండలంలోని కొండనాగులకు చెందిన భగవంతరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వాహనాల తనిఖీ

కోడేరు: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఎస్ఐ కురుమూర్తి వాహనాల తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది సుధాకర్ నాయక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించండి

కల్వకుర్తి: ప్రభుత్వ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని శనివారం హైదరాబాద్‌లో కమిషనర్ శృతిఓజాకు వినతిపత్రం అందించినట్లు గెస్ట్ లెక్చరర్‌ల సంఘం నాయకుడు సదానందంగౌడ్ తెలిపారు. పదేళ్లుగా 1,654 మంది పనిచేస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించడంతోపాటు వేతనాలు నెలనెల అందించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో యాకూబ్‌పాషా, శ్రీనివాస్‌గౌడ్, కీర్తి, వేణుయాదవ్ పాల్గొన్నారు.

రెండు ఇసుక టాక్టర్ల పట్టివేత

నాగర్‌కర్నూల్ క్రైం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోవర్ధన్ శనివారం తెలిపారు. మండలంలోని బొందలపల్లిలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించామని తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



తాడూరు మండలం లచ్చిరాంతండాలో..



లింగాల మండలం అంబట్‌పల్లి ఉన్నత పాఠశాలలో..



లింగాల మండలం దారారంలో..

సాక్షి, నెట్‌వర్క్: తాడూరు మండలంలోని లచ్చిరాం తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. లింగాల మండలంలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దారారం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. తెలకపల్లి మండలంలోని కార్వంగా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు సూచించారు. పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాముల ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు హెచ్ఎం రాఘవేందర్ తెలిపారు.



ఊర్కొండ మండలం రాచాలపల్లిలో..



తెలకపల్లి మండలం కార్వంగలో..

ఈ- కేవైసీ తప్పనిసరి



లింగాలలో ఈ-కేవైసీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

లింగాల: పీఎం కిసాన్ యోజన పథకంలో లబ్ధిపొందాలంటే ఈ-కేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ విషయంలో తరచుగా ప్రకటనలు చేస్తున్నప్పటికి రైతులు స్పందించడం లేదన్నారు. ఈ-కేవైసీ లేకపోతే నష్టపోతారని తెలిపారు. మండలంలో ఇంకా 330 మంది రైతులు చేయించుకోలేదని, వారందరూ స్పందించాలని ఏఓ కోరారు. ఈ విషయంలో మీసేవా కేంద్రాలు, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ సురేంద్రరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వెల్దండ: రేషన్‌కార్డు లబ్ధిదారులు ఈకేవైసీ తప్పనిసరి చేయించుకోవాలని రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడు జంగయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో రేషన్‌కార్డు లబ్ధిదారులు ఈ-కేవైసీ చేయించారు. కొంతమంది లబ్ధిదారులు రేషన్ షాపుల వద్దకు బియ్యం కోసం వస్తే వారి పేర్లు అందులో లేనట్లు వస్తుందన్నారు. రేషన్‌కార్డులో పేర్లు ఉన్నవారందరూ ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈనెల చివరి వరకు గడువు ఉందన్నారు.

కోడేరు: మండలంలోని రైతులు కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ పంట సాయం డబ్బులు పొందే తప్పనిసరిగా బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ లింక్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీరాం తెలిపారు. ఈ-కేవైసీ చేసుకోని వారికి డబ్బులు పడవని, రైతులు సమీపంలోని మీసేవ సెంటర్లలో సంప్రదించాలన్నారు.

వెట్టి చాకిరి నిర్మూలపై కళాజాతా

మన్ననూర్: నేషనల్ ఆదివాసి సాలిడారిటి, రాష్ట్ర మహిళా భద్రత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వెట్టి చాకిరీ, బాల్య వివాహాల నిర్మూలనపై శనివారం మన్ననూర్‌లోని అంబేడ్కర్ కూడలిలో కౌన్సిల్ కోఆర్డినేటర్ వాసుదేవ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వెట్టి చాకిరి విమోచన వారోత్సవాలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో వెట్టి చాకిరి, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణకు సంబంధించి పలు అంశాల గురించి ఆట, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకించి పాలమూరు జిల్లాలో అవగాహన లేని అమాయకులను గుంపు మేస్త్రీలు డబ్బులు ఎరచూపి దూర ప్రాంతాలకు వలస తీసుకుపోయి వెట్టి పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. ఈ ఆగడాలు శ్రమ దోపిడిని ఎదురించాలని కళారూపాల ద్వారా పిలుపునిచ్చారు. ఇలాంటి ఘటనలు కనపడితే పోలీస్ శాఖ వారికి తెలియజేస్తే వెట్టి చాకిరి నిర్మూలనా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మహేష్, జయప్రకాష్, కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.



వెట్టి చాకిరి నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న కళాబృందం

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కొల్లాపూర్‌లో వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

కొల్లాపూర్: పట్టణంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాంచందర్ యాదవ్, నరేందర్‌రెడ్డి, కాటం జంబులయ్య, జాఫర్, కట్టా శ్రీనివాసులు, రుక్మద్దీన్, నిరంజన్, నర్సింహ, శంకర్‌నాయక్, హరికృష్ణ పాల్గొన్నారు.

దోమలపెంట: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని శనివారం దోమలపెంటలో బీఆర్ఎస్ నాయకులు మహేష్, ఎడ్లశేఖర్ యాదవ్, తిమ్మప్ప, ప్రసాద్, ఎదిరే శేఖర్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.

వెల్దండ: మండల కేంద్రంలో బస్‌స్టాండ్ ఆవరణలో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, శేఖర్, మధుసూదన్‌రెడ్డి, నర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్యగౌడ్, యాదయ్యగౌడ్, సలీం, రమేష్, చండీశ్వర్, శ్రీను తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాజేష్, సురేందర్‌గౌడ్, పవన్, మేఘనాథ్, రఫియోద్దీన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో విజయ్‌గౌడ్, సూర్యప్రకాష్ రావు, మధు, బోగిరెడ్డి, సైదులుగౌడ్, శేఖర్, మనోహర్‌రెడ్డి, సూరి తదితరులు పాల్గొన్నారు. భారత జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ పావని కేక్‌ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో శనివారం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా రోగులకు బీఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, సోమ్లానాయక్, రమేష్, నాయకులు అమీనొద్దీన్, కుత్బొద్దీన్, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్లలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొండ్ర బిచ్చయ్య, బంగారయ్య, గురువయ్య, లక్ష్మణ్‌రావు, రహీం, కృష్ణయ్య పాల్గొన్నారు.



దోమలపెంటలో..



వెల్దండలో..

డ్రైనేజీ పనులు ప్రారంభం



పనులకు భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ

తాడూరు: మండలంలోని యత్మతాపూర్‌లో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి శనివారం డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులు ప్రారంభించిన వెంటనే ఎటువంటి పరిస్థితుల్లో పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురుమయ్య, నరేందర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, కృష్ణారెడ్డి, పీఆర్ఏఈ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ

తాడూరు: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సీఎంఓ వెంకటయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతోపాటు గుంతకోడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో సందర్శించారు.

ఉప్పునుంతల: పిల్లల విద్యా ప్రగతికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సూచించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడారు.

కొట్రలో సీసీ కెమెరాల ఏర్పాటు



వెల్దండ: మండల పరిధిలోని కొట్ర గ్రామంలో శనివారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు 16 ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. పోలీసుల సహకారంతో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. శనివారం రూ.4లక్షల విలువ చేసి 20సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు

మన్ననూర్: స్థానిక అంబేడ్కర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కాంప్లెక్స్ హెచ్ఎం సిద్ధార్థ మహదేవ్ శనివారం టై, బెల్టులు అందజేశారు. తను చిన్నతనంలో చదువుకున్న పాఠశాలలో, ప్రస్తుతం చిన్నారులకు ఇలాంటి సాయం చేసేందుకు అవకాశం రావడం సంతోషకరం అన్నారు.

కల్వకుర్తిరూరల్: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని ఎంపీఐ రాంబాబు అన్నారు. శనివారం పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

బిజినేపల్లి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజలకు విద్యుత్ కష్టాలు ప్రారంభమయ్యాయని, ఆ కష్టాల నుంచి తక్షణమే విముక్తి కలిగించాలన్నారు. రైతుల రుణమాఫీపై చేసిన వాగ్దానంపై ప్రభుత్వం నోట ఇప్పటి వరకు స్పష్టమైన హామీ రాలేదన్నారు. రైతులకు రైతుబంధు కూడా అందలేదని, త్వరగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

కనులపండువగా కల్యాణోత్సవం

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరులో రథసప్తమిని పురస్కరించుకుని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి అలువేలు మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. స్వామి వారికి పూర్ణాభిషేకం, శేషవాహన సేవ, సూర్యవాహన సేవ,అశ్వవాహన సేవలతో పాటు సాయంత్రం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రాత్రి స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు.

అట్టహాసంగా రథోత్సవం..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున భక్తులు రథోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం కుంకుమార్చన, ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

తెలకపల్లి: మండలంలోని గౌరారం సాయిలింగేశ్వర దేవాలయంలో శుక్రవారం ఉదయం నుంచి హోమాలు, పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం వరకు గ్రామంలో రథం లాగారు. తెల్లవారుజామున ఏర్పాటు చేసిన అగ్నిగుండ మహోత్సవంలో నడిచారు.



రథాన్ని లాగుతున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు



సామూహిక వ్రతాలలో పాల్గొన్న భక్తులు

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లిలో శనివారం సూర్యనారాయణస్వామి పంచమవార్షికోత్సవం సందర్భంగా ఆలయ ఆవరణలో సామూహిక వ్రతాలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, పూజా కార్యక్రమాలతోపాటు ఆయా గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భజనలు, సూర్యోస్తోత్ర శతనామవలి, సూర్యఆదిత్య పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు.

కులగణనకు ప్రభుత్వ తీర్మానంపై హర్షం

బల్మూర్: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగణనకు ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించడంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడారు. బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం చేసే కులగణన ఎంతో దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ పేదల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో కాశన్న యాదవ్, వెంకట్‌రెడ్డి, రాంప్రసాద్‌గౌడ్, ఖదీర్, వెంకటయ్య, చంద్రమౌలి, మహేష్, మైమూద్, సాయి, మాశన్న, జాహంగీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట: బీసీ కులగణనకు అసెంబ్లీ అమోదం తెలపడం సంతోషంగా ఉందని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశన్నయాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



బల్మూర్‌లో పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

సమగ్రకుల గణనపై హర్షం

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో బీసీ సమగ్రకుల గణనపై నిర్ణయం తీసుకోవడంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నిరంజన్, మల్లేష్‌గౌడ్, శ్రీను, రవీందర్‌గౌడ్ శనివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులకు అభినందన



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తెలకపల్లి: జిల్లా కేంద్రంలోని నిర్వహించిన పోటీల్లో పెద్దపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు అంశం జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పెద్దపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు చాంద్‌పాషా, శ్రీనివాస్‌రెడ్డి పలువురు అభినందించారు.

మానవత్వం చాటుకున్న వెల్దండ సీఐ

కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్ర సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన దంపతులను వెల్దండ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించిన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్‌తండాకు చెందిన బోసింగ్, బొజ్జి దంపతులు తమ బంధువుల అంత్యక్రియలకు వెళ్లి బైక్‌పై తండాకు తిరిగి వస్తున్నారు. తాండ్ర సమీపంలో బైక్ అదుపు తప్పడంతో కింద పడిపోయారు. వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో అటుగా వెళ్తున్న వాహనదారులు ఎవరూ వారిని పట్టించుకోలేదు. వెల్దండ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి వెల్దండ నుంచి కల్వకుర్తి మీదుగా చారకొండకు వెళ్తున్నారు. ఆ సమయంలో గాయాలపాలైన వారిని గమనించి వెంటనే అటుగా వెళ్తున్న ఆటోలను ఆపి వారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి పంపించారు. ఆయన వెంట సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, జానకీరాం ఉన్నారు.



క్షతగాత్రులను తరలిస్తున్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి

ముగిసిన క్రీడాపోటీలు

కొల్లాపూర్: సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీలు శనివారం రాత్రి ముగియడంతో విజేతలకు గిరిజన సంఘం నాయకులు బహుమతులు ప్రదానం చేశారు. ఉత్సవాల్లో భాగంగా నాయకులు పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట బైక్ ర్యాలీ చేపట్టారు. ఎంపీపీ బోజ్యానాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ సోమ్‌నాథ్‌నాయక్, హన్మంతునాయక్, బస్తీరాం నాయక్, శంకర్‌నాయక్, గోవింద్, గోపాల్ ఉన్నారు.



ర్యాలీలో గిరిజన సంఘం నాయకులు

స్టేట్ ర్యాంకర్‌కు సన్మానం

కల్వకుర్తి రూరల్: టీఎస్ పీఎస్సీ ఇటీవల విడుదల చేసిన టీపీబీఓ ఉద్యోగ నియామక పరీక్ష ఫలితాల్లో పట్టణానికి చెందిన సోహెలొద్దీన్ రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించాడు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బాలాజిసింగ్ యువకుడితో పాటు తండ్రి సలీమోద్దీన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, శంకర్, శివ, రామస్వామి, సంతుయాదవ్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.